తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, డిసెంబర్ 23, 2025 సంపుటి-2 సంచిక-9 పేజీలు- 19
The Largest Readers Local Digital Daily

## సిగాచి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

15



- టీపీజేఏసీ జిల్లా చైర్మన్ వై.అశోక్ కుమార్
- జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి

సంగారెడ్డి, డిసెంబర్ 22 (సిరిన్యూస్): సంగారెడ్డి జిల్లా పాశమైలారం 'సిగాచిస పరిశ్రమ ఘోర పేలుడు ఘటనలో తమ వారిని కోల్పోయి, కనీసం మృతదేహాలు కూడా లభించక 'మిస్సింగ్' జాబితాలో ఉన్న ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తమ ఆవేదనను వెలిబుచ్చారు. బాధిత కుటుంబాలైన రాహుల్ కుమార్ శర్మ, జి.వెంకటేష్, సిల్వేరి రవి, శివజి కుమార్, విజయ్ కుమార్ నిషాద్, అఖిలేష్ కుమార్ నిషాద్, ఇర్ఫాన్ అన్సారి, సూర్యనోళ్ళ జస్టిన్ కుటుంబాలు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ ఎనిమిది మంది బాధిత కుటుంబ సభ్యులు 'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను వ్యక్తిగతంగా కలిసి డెత్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ రాతపూర్వక వినతి పత్రాలను సమర్పించారు.



# కొలువుదీరిన పల్లెల్లో పాలకవర్గాలు!

### కొత్త సర్పంచ్‌లకు అగ్ని పరీక్షే...

ఉమ్మడి జిల్లాలో గెలుపొందిన నూతన సర్పంచులకు పంచాయతీల నిర్వహణ అగ్ని పరక్షగా మారుతోంది. గత ఫిబ్రవరి 2న పదవీకా లం ముగిసినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కొత్తగా కొలువైన పంచాయతీలకు నిధుల కొరత తీవ్రంగా ఉంది. ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తే తప్ప అభివృద్ధి ముందుకు సాగదు. సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు అనేక హామీలిచ్చారు. వాటన్నింటిని నెరవేర్చాలంటే ప్రభుత్వ నిధులు అత్యవ సరం. గతంలో సర్పంచులు చేసిన పనుల బిల్లులు ఇప్పటికీ మంజూరు కాకపోవడంతో మాజీ సర్పంచుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. కొత్తగా కొలువైన పాలకవర్గాలకు మాత్రం గ్రామాల అభివృద్ధి అగ్ని పరీక్షగానే మారుతుందని భావిస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో నూతన సర్పంచుల బాధ్యతల స్వీకరణ
- ప్రత్యేక పాలనకు స్వస్తి..నూతన ఒరవడికి శ్రీకారం
- నిధులిస్తేనే గ్రామాల అభివృద్ధి
- ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఆదుకోవాలి
- నూతన సర్పంచులకు అగ్ని పరీక్షే

లోపలి పేజీల్లో









ప్రత్యేక పాలనలో మగ్గిన పల్లెల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం నాడు బాధ్యతలను స్వీకరించారు. ఇన్నాళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలకు విముక్తి కలిగింది. ఆయా గ్రామ పంచాయతీలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీంతో ఎన్నికలు జరిగే వరకు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టింది. ఉమ్మడి జిల్లాలో మూడు విడుతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొంగొత్త పాలనకు పంచాయతీలు ముస్తాబయ్యాయి. కొత్త పంచాయతీలు కొలువుదీరిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో మొదటి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- ఓటర్ల జాబితాలో కనిపించని ఫోటోలను గుర్తించాలి
- ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

2

## ముగిసిన మాక్ ఎక్సర్‌సైజ్

### పారిశ్రామిక ప్రమాదాలపై విజయవంతంగా మాక్ డ్రిల్

- నిశితంగా పర్యవేక్షణ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ లో కొనసాగిన మాక్ డ్రిల్
- ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు...
- అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాన్ని నివారించవచ్చు...
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



3



## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

- శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు
- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష

9

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మెదక్, డిసెంబర్ 22(సిరిన్యూస్):** రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని,మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని,ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని రెండు.నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు,ఎంట్రీలు, సవరణలు,తొలగింపులు మరియు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు కు లక్ష్యం నిర్దేశించాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీ ఓ లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం

### బండ రాయితో ఆలయ నిర్మాణం పనులు చురుకుగా ప్రవారీ కూడా నిర్మాణం

**గుమ్మడిదల, డిసెంబర్ 22 ( సిరి న్యూస్):** భారీ ఎత్తున నిర్మాణం చేపడుతున్న శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. పురపాలక కేంద్రమైన గుమ్మడిదలలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం పనులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. గతంలో ఉన్న ఆలయాన్ని పూర్తిగా తొలగించి పూర్తిస్థాయిలో రాతి కట్టడంతో ఆలయ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణంతో పాటు ప్రాకార మండపం పనులు పూర్తయినాయి. ప్రస్తుతం ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పనులను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతంలోనే కని విని ఎరగని తీరులో ఆలయ నిర్మాణం చేపట్టుతున్నారు. భారీ బడ్జెట్ తో కూడిన ఈ ఆలయ నిర్మాణం కొనసాగుతుంది. పనులను త్వరగా పూర్తిచేసి ఆలయ నిర్మాణం ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధం చేసే సమయం కూడా త్వరలోనే ఉందని ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి తెలిపారు.

### చురుకుగా ప్రవారీ కూడా నిర్మాణం పనులు

ఆలయ నిర్మాణం పనులు దాదాపుగా పూర్తి కావడంతో ఆలయం చుట్టూ ప్రవారి కూడా నిర్మాణం పనులు చెరుకుగా సాగుతున్నాయి. పూర్తిగా గుట్ట పైన బండరాతి పైన ఈ ఆలయ నిర్మాణం పనులు జరుగుతుండడంతో ప్రహరీ గోడ నిర్మాణానికి డ్రిల్లింగ్ మిషన్ ద్వారా రంధ్రాలను ఏర్పాటుచేసి ప్రవారి గొడ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్ల చుక్కయ్య, కోశాధికారి పోసుగారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, కాలకంటి రవీందర్ రెడ్డి, పోసుగారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు



జహీరాబాద్ డిసెంబర్ 22 (సిరి న్యూస్) తెల్లవారుజామున కురుస్తున్న దట్టమైన పొగ మంచు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతుంది. సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం న్యామతబాద్ శివారులో సోమవారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. అల్లాదుర్గం-మెటల్ కుంట రోడ్డులో రాయికోడు వైపు వెళ్తున్న చెరుకు లారీ, వరిపొట్టు లోడుతో గంగ్వార్ వస్తున్న లారీలు ఢీకొట్టుకున్నాయి. ప్రమాదంలో రెండు లారీల డ్రైవర్లు క్లీనర్లు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో మిర్జాపూర్(బి) ఆసుపత్రికి తరలించారు.

## డబల్ బెడ్ రూమ్ సముదాయానికి బస్సు సౌకర్యం

అమీన్ పూర్, డిసెంబర్ 23, (సిరిన్యూస్) అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ సముదాయంలో డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించిన కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగ అక్కడి కాలనీవాసులు వారికి ఉన్న సమస్యలలో భాగంగా వారి కాలనీకి రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు కావాలని కోరగ సమస్యకు స్పందించి సీఐ నరేష్ మియాపూర్ డిపో 2 మేనేజర్ వెంకటేశంతో సంప్రదింపులు జరిపి ప్రతిరోజు నాలుగు ట్రిప్పులు డబల్ బెడ్ రూమ్ కి తిరిగేల ఒక బస్సును ఏర్పాటు చేయించారు, సమస్యను గుర్తించి చొరవ తీసుకొని డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించిన అమీన్ పూర్ సీఐ నరేష్ కి కాలనీవాసులు, పుర ప్రముఖులు, పలువురు కృతజ్ఞతలు తెలిపి ప్రశంసించారు.







# ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్..

- పారిశ్రామిక ప్రమాధాలపై విజయవంతంగా మాక్ డ్రిల్..
- నిశితంగా పర్యవేక్షణ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ లోకొనసాగిన మాక్ డ్రిల్
- ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు...
- అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాన్ని నివారించవచ్చు...
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హత్నూర,డిసెంబర్ 22,(సిరి న్యూస్):**పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తయింది. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహ రించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసిచూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింప జేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. పొలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వ యంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చని అన్నారు.అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే నష్టాన్ని నివారించవచ్చన్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వయంతో మాక్ డ్రిల్ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఆర్డిఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ శాఖల అధికారులు, అరబిందో కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.








సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం
క్యాసారం గ్రామపంచాయతీ పాలకవర్గం



సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలం
నందిగామ గ్రామపంచాయతీ పాలకవర్గం



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం
భానూరు గ్రామపంచాయతీ పాలకవర్గం



జహీరాబాద్ : అల్గోల్ గ్రామంలో సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన.
చల్ల శ్రీనివాసరెడ్డి



జీర్లపల్లి గ్రామ సర్పంచ్ బొబ్బిలిగామ అమరేశ్వరి వార్డు సభ్యులు
ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం



కోహిర్.. కోహిర్ మండల్ .. గొట్టిగారపల్లి లో సర్పంచ్ బాధ్యతలు
స్వీకరించిన. విష్ణు రాథోడ్



మేదపల్లి గ్రామ సర్పంచ్ కోళ్లుర్ అరుణ వార్డ్ సభ్యులు
ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



బొప్పన్ పల్లి గ్రామ సర్పంచ్ అమృత్ వార్డు
సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



బోరేగావ్ గ్రామ సర్పంచ్ పోలీస్ నాగేందర్ వార్డు సభ్యులు ప్రమాణస్వీ
కారం చేస్తున్న దృశ్యం




సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ వార్డు
సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



ప్యారవరం గ్రామ సర్పంచ్ నర్మద రాణి
వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



కుప్పనగర్ గ్రామ సర్పంచ్ మఠం రాజ్ కుమార్ స్వామి వార్డు
సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



గుమ్మడిదల : రామిరెడ్డి బావి పాలక పాలకవర్గాన్ని సన్మానిస్తున్న
కాంగ్రెస్ నాయకులు



గుమ్మడిదల : ప్రమాణ స్వీకారం అనంతరం కొత్తపల్లి గ్రామపంచా
యతీ



గుమ్మడిదల :వీరారెడ్డిపల్లి సర్పంచిని సన్మానిస్తున్న సిజిఆర్ ట్రస్ట్
చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



జూనేగావ్ గ్రామ సర్పంచ్ బోయిని విజయ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం



గుమ్మడిదల: పదవి బాధ్యతలు చేపట్టిన అనంతారం గ్రామపంచాయతీ పాలకవర్గం



గుమ్మడిదల :పాలకవర్గం సభ్యులతో మంబాపూర్ గ్రామపంచాయతీ



కక్కర్వాడ గ్రామ సర్పంచ్ హేమలత వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం సంగుపేట్ గ్రామపంచాయతీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం రామ్సన్ పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ప్రమాణ స్వీకారం అనంతరం మొగుడంపల్లి మండలం దానసరి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులతో



ప్రమాణ స్వీకారం అనంతరం కోహిర్ మండల్ సజ్జాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు



ప్రమాణ స్వీకారం అనంతరం మొగుడంపల్లి మండలం దానసరి గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం పోసన్ పేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం చింతకుంట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం కిచ్చనపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం తాలెల్మ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం రోళ్ళ పాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం ఎర్రారం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థి



కొండాపూర్: ప్రమాణ స్వీకారం అనంతరం తమ్మాళి బాయి తాండ గ్రామపంచాయతీ పాలకవర్గం



కొండాపూర్: ప్రమాణ స్వీకారం అనంతరం గుంతపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం డాకూర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం నేరడి గుంట గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం మాసన్ పల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం మన్సన్ పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



కొండాపూర్: ప్రమాణ స్వీకారం అనంతరం అనంతసాగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం తాడు మనూర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం కన్సన్పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



కొండాపూర్: ప్రమాణ స్వీకారం అనంతరం మల్లేపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం చందంపేట గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం నాదులాపూర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం అన్నా సాగర్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థి



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం సాయిబాన్ పేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ



ఈదులపల్లి గ్రామ సర్పంచ్ పి.సంగమ ని వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



చీలమామిడి గ్రామ సర్పంచ్ జై రాజ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం



గురుజువాడ ఉప సర్పంచ్ పెద్ద గొల్ల సాయికుమార్



ఆందోల్ : ప్రమాణ స్వీకారం అనంతరం అల్మైపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ







# మీ ఓటే నాకు సీటు

## -వెల్టూరు సర్పంచ్ తొంట కిష్టయ్య

**సదాశివపేట. డిసెంబర్ 22. (సీరిన్యూస్ )**సదాశివపేట మండలంలో గ్రామ సర్పంచ్ గా తొంట కిష్టయ్య, వార్డ్ మెంబర్లు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ తొంట కిష్టయ్య మాట్లాడుతూ మీ ఓటు వల్లనే నాకు సర్పంచ్ సీటు లభించందన్నారు.నా పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలోని సమస్యలని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయికోటి పవిత్ర, వార్డు మెంబర్లు మ్యాతరి సుందర్, శామ్నా గారి మొగులమ్మ, తుడుం కిష్టయ్య, నాగోల్ల బాలమణి, రాకేష్, గడ్డమీది శ్రీనివాస్, కాడి సురేష్, తలారి చంద్రయ్య, మల్లేపల్లి వెంకటలక్ష్మి గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద రెడ్డిపేట గ్రామ సర్పంచ్ గా కుమ్మరి అనసూజ లింగం ప్రమాణ స్వీకారం

**పుల్కల్ డిసెంబర్ 22 (సిరిన్యూస్)** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పరిధిలో పెద్ద రెడ్డి పేట గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచిగా కుమ్మరి అనసూజ లింగం ,వాడు సభ్యుడు ప్రమాణస్వీకారం మరియు సభ్యులను కొత్త సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. అనుసూజ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తామని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తనను గెలిపించాలని ఆమె అన్నారు. నన్ను గెలిపించిన మన గ్రామ ప్రజలందరికీ ఇలాంటి ఆపద రాకుండా కష్టసుఖాలలో మీ బాధను నేను పంచుకుంటానని నన్ను గెలిపించిన మా పెద్ద రెడ్డిపేట గ్రామ ప్రజల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె హితువు పలికారు.

# గ్రామంలోని సమస్యలని పరిష్కరిస్తా

## -నంది కంది గ్రామ సర్పంచ్ రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి

**సదాశివపేట. డిసెంబర్ 22. (సిరి న్యూస్ )** సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామం లో సోమవారం నాడు గ్రామ సర్పంచ్ గా రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, గ్రామంలోని సమస్యలని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల శివరాం, వార్డు మెంబర్లు గంగోజిపేట లక్ష్మణ్, నల్లపూరం అరుణ, గొల్ల సంగయ్య, గంగోజిపేట విమల, వెల్టూరి సుహాసిని, ఎర్రగుళ్ల రవికృష్ణ, గంగోజిపేట యశ్వంత్, వెల్టోరి లలిత, ఆసన్న గారి మానెమ్మ, ఎర్ర గొల్ల కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవే నా లక్ష్యం

## -నూతన సర్పంచ్ కుడుము స్కూల్ పద్మావతి

జహీరాబాద్. డిసెంబర్ 22. (సిరి న్యూస్) కోహిర్ మండలంలోని సజ్జపూర్ గ్రామ సర్పంచుగా కుడిముస్కుల పద్మావతి , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పోరాడుతానని, గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే మైసయ్య , వార్డ్ మెంబర్లు ఈరన్న, అమృతము , కళావతి , రాదయ్య , ఇమ్రాన్ , గ్రామ పెద్దలు యువకులు,పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన మండల విద్యాధికారి

పఠాన్ చెరువు, డిసెంబర్ 22 (సిరి న్యూస్ ): రామచంద్రపురం నూతన మండల విద్యాధికారిగా రాములు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే మైపాల్ రెడ్డిని కలిశారు. నిబద్ధతతో పనిచేసే మండల విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జెడ్పియస్ ఆర్ సి పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.పి.రాథోడ్, రామకృష్ణా రెడ్డి, రవీందర్, సమద్, నాగభూషణరావు పాల్గొన్నారు.



## ప్రజా సేవే, గ్రామీణ అభివృద్ధియే నా లక్ష్యం

**-ఆరూరు గ్రామ సర్పంచ్ నాయి కోటి లావణ్య మధు ప్రమాణ స్వీకారం.**

**సదాశివపేట. డిసెంబర్ 22. (సిరి న్యూస్ )** సోమవారం నాడు సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామ సర్పంచ్ గా నాయి కోటి లావణ్య మధు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు . అనంతరం ఉపసర్పంచ్ గా మ్యాదరి విట్టల్ వార్డ్ మెంబర్లు వార్డు మెంబర్లు దానయ్య గారి భరత్ కుమార్, బొబ్బిలిగామ భాగ్యలక్ష్మి, టేకూరి అంజయ్య, మన్నే నాగేష్, తుమ్మలపల్లి భారతమ్మ, మన్నే రమేష్ కుమార్, నాగేష్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు నూతన పాలకవర్గానికి పూలమాలవేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే నా లక్ష్యం

**-నూతన సర్పంచ్ కుడుము స్కూల్ పద్మావతి**

**జహీరాబాద్. డిసెంబర్ 22. (సిరి న్యూస్)** కోహిర్ మండలంలోని సజ్జపూర్ గ్రామ సర్పంచుగా కుడి ముస్కుల పద్మావతి , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పోరాడుతానని, గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే మైసయ్య , వార్డ్ మెంబర్లు ఈరన్న, అమృతము , కళావతి , రాదయ్య , ఇమ్రాన్ , గ్రామ పెద్దలు యువకులు,పాల్గొన్నారు.





## సూరారం గ్రామాన్ని సుందర వందనంగా చేస్తా

**–నూతన సర్పంచ్ ముక్దుం పటేల్**

**సదాశివపేట. డిసెంబర్ 22. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని సూరారం గ్రామ సర్పంచుగా ముగ్ధం పటేల్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ముగ్ధం పటేల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పోరాడుతానని, గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అహ్మద్, వార్ మెంబర్లు తయభా, ఇలియాస్, శ్రావణ్ గౌడ్, టేకోరి లక్ష్మయ్య, సురేష్, జగదీశ్వరి, మన్నే లక్ష్మి, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## నాగులపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**-నాగులపల్లి సర్పంచ్ నాగులపల్లి విజయ లక్ష్మి శివనంద్ గౌడ్.**

**సదాశివపేట. డిసెంబర్ 22. (సిరి న్యూస్ )** సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామ సర్పంచ్ గా నాగులపల్లి విజయలక్ష్మి శివానంద్ గౌడ్, వార్డు మెంబర్లు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలని పరిష్కరిస్తానని మురికి కాలువలు నీటి సమస్య ముఖ్యంగా గ్రామానికి రోడ్డు సమస్య తీవ్ర ఇబ్బందిగా ఉందని, జగ్గారెడ్డి మరియు టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో రోడ్డు సమస్య తొందరలోనే తీరుస్తానని తెలిపారు. తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మరియు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు తాడెం బాలయ్య, బసన్న గారి స్వరూప, ఎల్లకొండ నరసింహులు, పెద్ద జోగు సుశీల, కర్మాని నాగమణి, జోగు పద్మారావు, పందుల జగదీశ్వర్, గౌండ్ల నరసింహులు గౌడ్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## అట్టహాసంగా విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకారం

**పటాన్ చెరు, డిసెంబర్ 22, (సిరి న్యూస్):** మండల పరిధిలోని నందిగామ గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. సర్పంచ్ గా ఎల్లగొని విక్రమ్ గౌడ్, ఉప సర్పంచ్ గా గోరెమియ, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అందరూ సభ్యులను కొత్త సర్పంచ్ విక్రమ్ గౌడ్ మెమెంటో, శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తామని చెప్పారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తనను గెలిపించాయని అన్నారు. కాంగ్రెస్ కార్య కర్తలు బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్**

పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ గౌడ్ తో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుత పాలన అందించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాల ప్రమాణస్వీకారం..

**హత్నూర, డిసెంబర్ 22,(సిరి న్యూస్)** హత్నూర మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలక వర్గాల ప్రమాణస్వీకార మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. హత్నూర గ్రామపంచాయతీ పరిధిలోని 6వ వార్డు నుంచి ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలు వల్లి గారి శారద లక్ష్మి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీర ధరించి ఆమె ప్రమాణస్వీకారం చేయడం ద్వారా మహిళా సంక్షేమానికి, ప్రభుత్వ పథకాల పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామ పెద్దలు, మహిళలు, పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో మండల అధికారులు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని, గ్రామ అభివృద్ధి కోసం పాలక వర్గాలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. గ్రామాల్లో నూతన పాలన ప్రారంభమైందన్న ఆశాభావం ప్రజల్లో కనిపించింది.






# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

- శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు
- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష



**పటాన్ చెరు , డిసెంబర్ 22, (సిరి న్యూస్):** మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65 వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని, శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాది మంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని, ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పలు సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. వర్షపు నీటిని తరలించేందుకు సర్వీస్ రోడ్డు పై నిర్మిస్తున్న కాలువల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం మూలంగా ప్రారంభానికి ముందే కూలి పోతున్నాయని తెలిపారు. విస్తరణ పనుల్లో వేగం పెంచకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తలితే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో తిరిగి సమావేశమై పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, విద్యుత్ శాఖ డిఈ భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ మీటింగ్లు సద్వినియోగం చేసుకోవాలి

### ఎం ఐ ఓ నాగేశ్వర్ నాయక్



**పటాన్ చెరు , డిసెంబర్ 22, (సిరి న్యూస్):** విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల నెలా నిర్వహించే కాంప్లెక్స్ కాంప్లెక్స్ మీటింగ్ లు అందరూ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసు కోవాలని, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. సోమవారం నాడు పట్టణం లోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల తో ఆయన మాట్లాడారు. భవిష్యత్తు లో ఉపాధ్యాయులకు ఒక దిక్సూచి గా ఈ సమావేశాలు ఉంటాయన్నారు. తర్వాత ఆయన పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు పరిశీలించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుల తో పాటు, మిడ్ డే మిల్స్ పర్యవేక్షణ చేసే ఉపాధ్యాయులు పరిశుభ్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె కృష్ణ మోహన్ రావు, ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు మోహన్, ధనరాజ్, సుధారాణి, పద్మ, జీవన లత. శబరి. రమేష్, జిల్లా రిసోర్స్ పర్సన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులలో 3 లక్షల 50 వేల చేప పిల్లలను వదిలిన ప్రజా ప్రతినిధులు



**పటాన్ చెరు , డిసెంబర్ 22, (సిరి న్యూస్):** మత్స్యకారుల అభివృద్ధి కొరకై ప్రభుత్వం అందజేసిన 3 లక్షల 50 వేల చేప పిల్లలను ఈ రోజు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని 65 వ జాతీయ రహదారి పక్కన గల సాకి చెరువు మరియు తిమ్మక చెరువు లలో వదిలారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు మాట్లాడుతూ... మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందులో భాగంగా ఈ రోజు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక చెరువు లలో 3 లక్షల 50 వేల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గున్నాల నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు యాదవ్, బడ్లగూడ టౌన్ అధ్యక్షులు భరత్ కుమార్, ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మాజీ వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి, అజ్మత్, కళ్యాణ్ యాదవ్, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో పటాన్ చెరు డిఎస్పీ కార్యాలయం

### 12 కోట్ల రూపాయలతో కార్యాలయం నిర్మాణం

### భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, డిసెంబర్ 22, (సిరి న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలో ఆధునిక వసతులతో, అత్యధిక సౌకర్యాల తో సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో 44010 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం ఎల్ ఏ గూడెం మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో, విశాలమైన గదులతో 44 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెల్లార్, జి ప్లస్ టు అంతస్తులతో కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో డీఎస్పీ కార్యాలయం భవనాన్ని పూర్తిగా తొలగిస్తున్న నేపథ్యంలో నూతన కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని వస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో పాత పోలీసు స్టేషన్ భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతి భద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పాండు, నరసింహ రెడ్డి, శ్యామ్ రావు, అంతి రెడ్డి. నర్రా బిక్షపతి, బండి శంకర్, రామచందర్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, వెంకటేష్, కంకర శీనయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.





శివంపేట మండలం పెద్ద గొట్టిముక్క గ్రామ పంచాయతీ పాలకవర్గం



శివంపేట్ మండలం కొంత్తాన్ పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం



మనోహరాబాద్ లో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్.



శివంపేట మండలం బిబ్లు తండా గ్రామపంచాయతీ పాలకవర్గం



రెడ్డిపల్లి గ్రామ నూతన పాలకవర్గం సర్పంచ్ ఉపసర్పంచ్,చేగుంట MRO గారితో కలిసి చేగుంట ఎఎంసి మార్కెట్ ఛైర్మెన్ తాడేం వెంగళరావు గారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది.



పాపన్నపేట మండలం ర్యాంతిర్యం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సాయిరెడ్డి



హవేలి ఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చిన్న సాయిలు మరియు పాలక వర్గం




మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కన్నారం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



తూప్రాన్ మండలం కోనయ్యపల్లి పి.బి గ్రామపంచాయతీ పాలకవర్గం



తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం



శివంపేట మండలం పాంబండ గ్రామపంచాయతీ పాలకవర్గం



శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా







**కౌడిపల్లి డిసెంబర్ 22 ( సిరి న్యూస్** తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని పాంపల్లి నూతన సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ అన్నారు. సోమవారం నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం లో భాగంగా నూతన పంచాయతీగా ఏర్పడ్డ పాంపల్లి గ్రామంలో పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం గ్రామ ప్రత్యేక అధికారి పీఆర్ఏఈ మారుతి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు .నూతన పాలకవర్గం తీర్మానంపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు యువకులు, పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యశోద బాలకృష్ణ మాట్లాడుతూ.... గ్రామ తొలి సర్పంచ్ గా చేయడం ఆనందంగా ఉందని గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గెలుపొందిన వెంటనే రోడ్డు పక్క కాలనీలో నీటి సమస్యను సొంత నిధులతో తీర్చాలని పాలకవర్గంతో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కౌడిపల్లి ఎస్సై మురళి మాట్లాడుతూ నూతన పంచాయతీ పాలక వర్గాన్ని అభినందించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామంలో కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు చక్కగా చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలని యువకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పంచాయతీ

- **నూతన గ్రామపంచాయతీలో సంబురంగా ప్రమాణ స్వీకారోత్సవం**
- **నీటి సమస్య తీర్చి ప్రమాణస్వీకారం చేసి**
- **మొదటి పంచాయతీ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం గర్వంగా ఉంది**
- **పాంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.**
- **పాంపల్లి సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ**



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు



**మెదక్ డిసెంబర్ 22(సిరిన్యూస్)** రాబోయేది బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ప్రజాప్రతినిధులు పని చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.మెదక్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలా ముఖ్యమని, ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా గ్రామ పంచాయతీ అకౌంట్లోకి నిధులు వస్తాయని,సర్పంచులు,పాలకవర్గ సభ్యులు ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు.నాయకులు, కార్యకర్తలకు బీఆర్ ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలే పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పెట్టాయన్నారు. విజయం సాధించిన బీఆర్ ఎస్ మద్దతు సర్పంచ్, వార్డు సభ్యులు ఇదే ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇందుకు తమవంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉంటు గ్రామాలలోని సమస్యలు పరిష్కరింస్తూ,గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచులకు సూచించారు.

- **గెలిచిన ప్రజాప్రతినిధులు నమ్మకంగా పని చేయాలి.**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి.**

# గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్ పాలకవర్గం



**తూప్రాన్ డిసెంబర్ 21 సిరి న్యూస్** తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ నూతన పాలక వర్గ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీ శైలం మరియు ఉప్ప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొని పాలక వర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అదేవిధంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ది సాధ్యమని ఇప్పుడు ఇస్తున్న పథకాలు సబ్సిడీలు అన్ని ప్రజలకు అందుతున్నాయని బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే లాబపడిందని సామాన్య ప్రజలకు ఎలాంటి పథకాలు అందుబాటులోకి రాలేవని కొత్త పింఛన్ ఇవ్వలేకపోయారు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం కొత్త పింఛన్లు కొత్త రేషన్ కార్డులు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని ఆయన తెలిపారు అదేవిధంగా నర్సారెడ్డి ఆధ్వర్యంలో కిష్టాపూర్ నూతన సర్పంచ్ పాలకవర్గం చేరడం జరిగింది

# గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్

- **చైతన్య భారతి పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం**
- **గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివి**
- **చైతన్య భారతి హైస్కూల్ కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్**





**మెదక్ డిసెంబర్,22(సిరి న్యూస్)** గణిత దినోత్సవం సందర్భంగా మెదక్ పట్టణంలోని చైతన్య భారతి పాఠశాలలో సోమవారం గణితశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ పాఠశాల విద్యార్థులు చక్కగా గణిత శాస్త్రానికి సంబంధించి, విద్యార్థిని,విద్యార్థులు సుమారు 150 ప్రాజెక్టు వర్క్ లు చేశారు, పాఠశాలలో తిలకించడానికి వచ్చిన పేరెంట్స్ కు వివరంగా గణితం గురించి తెలియపరచడం జరిగింది,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మ్యాథ్స్ కు చెందిన నెంబర్ థియరీ, మాక్ టీట ఫంక్షన్స్, చాలా ప్రసిద్ధి పొందాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, మోహన్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు , పాల్గొన్నారు

# కొలువుదీరిన పంచాయతీ నూతన పాలకవర్గాలు



**అల్లాదుర్గం.. సిరి న్యూస్( డిసెంబర్ 22)**ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఆయా మండలాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు సోమవారం ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం చేత మండల స్పెషల్ ఆఫీసర్లు వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. గ్రామాలలోని గ్రామపంచాయతీ ల వద్ద పండుగ వాతావరణం లో కార్యక్రమం జరిగింది. సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, నిరంతరం పాటుపడతామని, గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా చేసేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మద్దూరి సౌమ్య, నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరప్ప, శశిధర్ రెడ్డి, రవి, హరికృష్ణ, రేణుక, గోపాల్ రెడ్డి, పడిగ జ్యోతి, కవిత, రమ్య, పాలిత్య శోభ, శంకర్ నాయక్, మాన్య నాయక్, మచ్చేందర్, తోపాటు పాలకవర్గం సభ్యులు, అధికారులు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

# నిజాంపేట మండలంలో.. అట్టహాసంగా సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవం





**నిజాంపేట డిసెంబరు 22 (సిరి న్యూస్ ):** నిజాంపేట మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో ఇటీవలి ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్ ల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా సాగింది. దీనిలో భాగంగా నందిగామ శేరి స్వప్న, బచ్చురాజ్ పల్లి చిమ్మనమైన శైలజ, రాంపూర్ పొన్నబోయిన ప్రవీణ్, నిజాంపేట చలిమేటి నరేందర్, కాసింపూర్ లౌడియా రామచంద్రం, జడ్చెరువు తండా: మలావత్ బాబు, నస్కల్: నాతి అంజమ్మ, చౌకత్ పల్లి మాడావత్ సునీత, నగరం అంతంపల్లి సుశీల, వెంకటాపూర్: ముత్యాల సరిత, నార్లాపూర్ బత్తుల స్వప్న, చల్మెడ బొమ్మెన మల్లేశం, రజా క్ పల్లి వజ్జా కనకరాజు, నందగోకుల్ పాతూరి భాను ప్రకాశ్ రెడ్డి, కల్వకుంట అందే కొండల్ రెడ్డి, తిప్పనగుళ్ళ మంగలి పల్లి మంజులకు ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ, వ్యవసాయ శాఖ అధికారులు ప్రమాణం చేయించి బాధ్యతలు అప్పగించారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు




- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు
- ఘనంగా సత్కరించిన నాయకులు, గ్రామ పెద్దలు
- ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేస్తామన్న నూతన పాలకమండలి
- గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

**చేగుంట డిసెంబర్ 22,సిరి న్యూస్** గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. ఇన్నాళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలకు ఇక విముక్తి కలిగింది. ఆయా గ్రామ పంచాయతీలో సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసారు. చేగుంట లో నాయకులు, గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయితీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం శాలువాలతో సత్కరించుకున్నారు. సుమారు రెండు సంవత్సరాల తర్వాత పల్లెలకు ప్రత్యేక అధికారుల పాలనతో



విముక్తి లభించింది. గత సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీంతో ఎన్నికలు జరిగే వరకు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టింది. జిల్లాలో మూడు విడుతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొంగొత్త పాలనకు పంచాయతీలు ముస్తాబయ్యాయి. కొత్త పంచాయతీలు కొలువుదీరిన అనంతరం మండల ప్రత్యేక అధికా




రులు, ఆధ్వర్యంలో మొదటి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గ్రామ ప్రథమ పౌరుడిగా మీకు నేనున్నా



**కౌడిపల్లి డిసెంబర్ 22 ( సిరి న్యూస్ )** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ ప్రథమ పరుడిగా గ్రామ ప్రజలందరికీ నేనున్నానని ఇలాంటి విభేదాలు వివక్షకు తావు లేకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా గెలుపొందిన పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ తన పాలకవర్గంతో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి తహల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని అభిమానులు, గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు ,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు మిఠాయి తినిపించి పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్ర కృష్ణ గౌడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని గ్రామ సమస్యలే తన ఎజెండాగా పాలకవర్గం సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఇదివరకే కొంతమేరకు నీటి సమస్య తీర్చమని మిగిలిన వాటిని గుర్తించి త్వరలో తీరుస్తారని సభాముఖంగా హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు జరుగుతాయని సర్పంచిగా గెలిచేది గ్రామ పౌరుడైనని తనకు ఎలాంటి భేదం లేకుండా పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు . రాజకీయాలు ఎన్నికలప్పుడే గాని ఫలితాల అనంతరం అభివృద్ధి మీదనే దృష్టి సారిస్తానని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న గ్రామ ప్రథమ పౌరుడిగా నేనున్నానని భరోసా కల్పించారు .గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానని మిగతా సమస్యలను గుర్తించి దశలవారీగా అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు రాజకీయ ప్రముఖులు, కుల సంఘాల నేతలు, గ్రామ ప్రజలు యువకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- రాజకీయాల కతీతంగా గ్రామాభివృద్ధి
- విభేదాలకు వివక్షకు చోటు లేకుండా ప్రజాపాలన
- ప్రతి కుటుంబానికి అండగా ఉంటా
- సమస్య మీదైతే పరిష్కారం నేనవుతా
- గ్రామ సమస్యలే ఎజెండాగా ముందుకు
- ప్రమాణ స్వీకారంలో
- కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్





## ప్రభుత్వ జూనియర్ కళశాలలో అట స్థలం పరిశీలన



**అల్లాదుర్గం..సిరి న్యూస్( డిసెంబర్ 22 )** ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గం, ప్రహరీ గోడ సరిహద్దులను సోమవారం సర్వే చేసి సరి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కె సత్తయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆట స్థలం లేకపోవటం వలన విద్యార్థులు ఆటలలో పోటీ పడలేకపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ కొరకు సరిహద్దుల ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యామ్ రావు రవికుమార్, రవీందర్,తుకారాం, శివ కుమార్ ,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాంట్రాక్టర్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గ్రామ ప్రథమ సర్పంచ్ మహిళా గా మీకు నేనున్నా



చిలిపిచేడ్ జగ్గంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నుకున్న సర్పంచ్, జనామొల్లా స్రవంతి రాందాస్ గౌడ్, ఉప సర్పంచ్,బండల లింగమయ్య వార్డు మెంబర్లు అందరూ కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చిలిపిచేడ్ ఎమ్మార్వో సహదేవ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, మరియు గ్రామ వార్డు మెంబర్లు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి, పోచయ్య యాదవ్ ,పెట్లోళ్ల నాగిరెడ్డి, సికింద్లపురం పోచయ్య ఈ కార్యక్రమంలో సునీత లక్ష్మారెడ్డి పాల్గొని వారికి శాలువా కప్పి వారికి ఊరు బాధ్యతలు బాగు చేయాలని కోరారు.

## అంతారం గ్రామ ప్రజలకు అండగా నేనున్నా



చిలిపిచేడ్ మండలం అంతారం గ్రామ ప్రజలకు అండగా నేనున్నానంటూ సర్పంచ్ పంబాల భాగ్యలక్ష్మి బురేష్ ముదిరాజ్, వార్డ్ మెంబర్స్ కుమ్మరి యాదయ్య, మమత, దుద్దల జనార్దన్, బాసడి అశ్విని, గాజుల దుర్గేష్, sk ఇర్ఫాన్, బర్మావత్ గీత, మూడ్ సంతోష్ నేడు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి యాదగిరి గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం

**చేగుంట డిసెంబర్ 22,సిరి న్యూస్** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజేశ్వర్,సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత శాస్త్ర ఆకృతలను ప్రదర్శించడం, క్విజ్ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రాధ, చల్లా లక్ష్మణ్, భవాని, వెంకటేష్, మనోహర్ రావు, శారదా, ఉమా దేవి, ఉమా మహేశ్వరీ, హిమవర్ష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





తూప్రాన్ మండల నాగులపల్లి సర్పంచ్ పాలకవర్గం సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కావేరి గారి వెంకట్ రెడ్డి



తూప్రాన్ మండల్ ఇస్లాంపూర్ పాలకవర్గం




తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామ సర్పంచిని సన్మానించిన బ్రాహ్మణపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ మరియు నాయకులు



శివంపేట్ మండలం గంగాయపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం



వెల్దుర్తి మండల ఉప్పు లింగాపూర్ గ్రామ సర్పంచ్ గా వంచ భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం



వెల్దుర్తి మండల ఉప్పు లింగాపూర్ గ్రామ సర్పంచ్ గా వంచ భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం



శివంపేట మండలం గోమారం గ్రామపంచాయతీ పాలకవర్గం



శివంపేట మండలం భిక్య తండా గ్రామపంచాయతీ పాలకవర్గం



శివంపేట్ మండలం ఎదులాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం



శివంపేట్ మండలం సీతారాం తండా గ్రామపంచాయతీ

## పేట సంస్కార్ విద్యాలయలో రామన్స్ మాథ్ డే దినోత్సవ వేడుకలు..

**పెద్ద శంకరంపేట్ డిసెంబర్ 22 (సిరి న్యూస్)** పెద్ద శంకరంపేట్.. మండల కేంద్రమైన పెద్ద శంకరం పెట్టాలని సంస్కార్ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు, అబాకస్, వేదిక్ మాథ్స్ లలో పరీక్షలు నిర్వహించడంతోపాటు గణిత శాస్త్రంలోని మెలుకువలతో కూడిన విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు.. విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నరేష్.. పి ఆర్ టి యు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. రాజశేఖర్ రెడ్డి.. సంస్కార్ విద్యాలయ కరస్పాండెడ్ సీతారామారావు దేశ్పాండే.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. ఆర్ఎస్ఎస్ కార్యవాహ జైహింద్ రెడ్డి.. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# సజావుగా సర్పంచ్‌ల ఉపసర్పంచ్‌ల ప్రమాణస్వీకారం



**కొల్చారం డిసెంబర్ 22( సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా ఒకటి కాంగ్రెస్ బల పరిచిన అభ్యర్థి ఏకగ్రీవం కాగా వై మాందాపూర్ తుక్కాపూర్ తాండ గ్రామపం చాయతీలు టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు తర్వాత జరిగిన 18 గ్రామాల సర్పంచులలో 11 టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు గెలు పొందగా రెండు భారతీయ జనతా పార్టీ బల పరిచిన అభ్యర్థులు నాలుగు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు మండల కేంద్రమైన కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దేవన్న గారి శేఖర్ భారతీయ రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి ఉప సర్పంచ్ గా కోరంపల్లి రాణి గోపి ప్రమాణ స్వీకారం చేశారు పైసల గ్రామ సర్పంచిగా యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు ఉప సర్పంచ్ రవీందర్ అంసన్ పల్లి సర్పంచ్ గా గీత రమేష్ రాంపూర్ సర్పంచ్ గా నెల్లి రాజు వరిగుంతం సర్పంచిగా పుట్టగళ్ల యేహన్ అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ గా గజినీ వెంకట్ గౌడ్ పోతం శెట్టిపల్లి సర్పంచ్ గా పాతూరి దయాకర్ గౌడ్ చిన్న ఘనపూర్ సర్పంచిగా మధుసూదన్ రెడ్డి సంగయ్యపేట సర్పంచిగా పుర్ర కాంతమ్మ రంగంపేట సర్పంచిగా అరిగి స్వర్ణలత విజయ్ కుమార్ సీతారాం తాండ కమిలి ఎనగండ్ల లక్ష్మి కొంగోడు స్వామి కోనాపూర్ నిర్మల నైనీ జిలాల్పూర్ దేవి సింగ్ సర్పంచులుగా పదవీ ప్రమాణస్వీకారం చేశారు మండల వ్యాప్తంగా 198 వార్డులకు కూడా ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

# బీఆర్ఎస్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

- నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మ రెడ్డి



**వెల్దుర్తి, డిసెంబర్ 22,(సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో గెలిచిన 11 గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్,లకు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్య క్రమాన్ని పురస్కరించుకొని, బాధ్యతలు స్వీకరించనున్న ప్రజా ప్రతినిధులను నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మ రెడ్డి శాలువాలతో సన్మానించి హృదయపూ ర్వక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామా ల అభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పం చులు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తా రని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి గ్రామంలో మౌలిక సదు పాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా కృషి చేయా లని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు పోయాయని, అదే స్ఫూర్తితో ప్రజ ల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దా లని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధే లక్ష్యం గా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వంతో కలిసి ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచే యాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా :ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా



**చేగుంట డిసెంబర్ 22,సిరి న్యూస్**చేగుంట మండల పరిదిలోని చందాయిపేట్ గ్రామ పంచాయతీ లో ఆధారంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు, తొమ్మిదో వార్డ్ మెంబర్ పబ్బ నగేష్ గుప్తా ను ఉపసర్పంచ్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటానని వార్డ్, గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు యువకులు, పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫిక్ సర్పంచ్ మాట్లాడుతూ.గ్రామ ఉపస ర్పంచ్ గా చేయడం ఆనందంగా ఉందని గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గెలుపొందిన వెంటనే రోడ్డు పక్క కాలనీలో నీటి సమస్యను సొంత నిధులతో తీర్చాలని పాలకవర్గంతో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో బర్రె మృతి

**చేగుంట డిసెంబర్ 22,సిరి న్యూస్** చేగుంట మండలం కసంపల్లి గ్రామానికి చెందిన గొల్ల పెంటయ్య తన బర్రె గడ్డి మేస్తుందంగా పక్కనే ఉన్న ట్రాన్స్ఫారం వైరు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది,

# కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు సర్పంచులు చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆవుల రాజిరెడ్డి



**శివంపేట్ డిసెంబర్ 22 (సిరి న్యూస్)** శివ్వంపేట్ మండలం గంగాయిపల్లి గ్రామ సర్పంచ్ సాయిలు, మాజీ సర్పంచ్ వెంకటేష్, సీతారామ్ తండా సర్పంచ్ సహదేవ్‌లు నేడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో ఇటీవల సర్పంచ్‌లుగా గెలుపొందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆవుల రాజిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

- ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీక్



**చేగుంట డిసెంబర్ 22,సిరి న్యూస్** చేగుంట గ్రామ పంచాయతీ లో సంబురంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ లు ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫిక్ ను శాలువాతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫిక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటానని వార్డ్ గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు యువకులు, పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఉపస ర్పంచ్ రఫిక్ సర్పంచ్ మాట్లాడుతూ.గ్రామ ఉపసర్పంచ్ గా చేయడం ఆనందంగా ఉందని గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గెలుపొందిన వెంటనే రోడ్డు పక్క కాలనీలో నీటి సమస్యను సొంత నిధులతో తీర్చాలని పాలకవర్గంతో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అయుత చండీయాగ



**తూప్రాన్ డిసెంబర్ 21సిరి న్యూస్** వెంకటాపూర్ మంలోని శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో సోమవారం రోజు ఘనమైన అయుత చండీయాగం ప్రారంభించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శృంగేరి కంచి పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో ఈ అయుత చండీయాగ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కొనసాగుతున్నాయని తెలిపారు ఈ యాగ మహోత్సవంలో భాగంగా అమ్మవారి గుడి ప్రాంగణంలో సింహం రెడ్డి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జంగంపల్లి నుండి ప్రత్యేక కోలాటల బృందం వారు ఆటపాటలతో భక్తులను అలరించారు ఆకట్టుకున్నారు అదే విధంగా తూప్రాన్ కమిషనర్ గణేష్ రెడ్డి బ్రహ్మణ పల్లి మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ భక్తులు పాల్గొని వివిధ మండల గ్రామాల పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అమ్మవారి కృపతో శాంతి సౌభాగ్యాలు చేకూరుతాయని ముఖ్యంగా వెంకటాపూర్ గ్రామస్తుల యువకుల భక్తులు భారీ సంఖ్యలో సహాయ శాఖాహాలతో మరియు దాతల సహకారంతో ఆయుత చండియాగం ప్రారంభమైందని వారికి ఎల్లవేళలా అమ్మవారి ఆశీస్సులు గణపతి దత్తాత్రేయ ఆశీస్సులు ఉంటాయని గుడి ప్రధాన పూజారి రవి పంతులు తెలిపారు

# సిగాచి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి



- టీపీజేఏసీ జిల్లా చైర్మన్ వై.అశోక్ కుమార్
- జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి

**సంగారెడ్డి, డిసెంబర్ 22 (సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశమైలారం 'సిగాచిస పరిశ్రమ ఘోర పేలుడు ఘటనలో తమ వారిని కోల్పోయి, కనీసం మృతదేహాలు కూడా లభించక 'మిస్సింగ్' జాబితాలో ఉన్న ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తమ ఆవేదనను వెలిబుచ్చారు. బాధిత కుటుంబాలైన రాహుల్ కుమార్ శర్మ, జి.వెంకటేష్, సిల్వేరి రవి, శివజి కుమార్, విజయ్ కుమార్ నిషాద్, అఖిలేష్ కుమార్ నిషాద్, ఇర్ఫాన్ అన్సారి, సూర్యనోళ్ళ జస్టిన్ కుటుంబాలు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ ఎనిమిది మంది బాధిత కుటుంబ సభ్యులు 'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను వ్యక్తిగతంగా కలిసి డెత్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ రాతపూర్వక వినతి పత్రాలను సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వచ్చే 10 రోజుల్లో డెత్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీపీజేఏసీ జిల్లా చైర్మన్ వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వ పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రకటించిన కోటి రూపాయల నష్టప రిహారం చెల్లింపులో తీవ్రమైన జాప్యం చేయడాన్ని తప్పు పట్టారు. ప్రజల కోసం, కార్మికుల కోసం న్యాయంగా నిలబడాల్సిన ప్రభుత్వ వ్యవస్థలు, నేడు పెట్టుబడిదారుల కొమ్ముకాయడం అత్యంత విచారకరమని ఆయన విమర్శించారు. మూడు నెలల్లోనే మిస్సింగ్ అయినవారి డెత్ సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పి మాట ఇచ్చిన అధికారులు ఆరు నెలలైనా జారీ చేయకపోవడం వ్యవస్థల వైఫల్యాన్ని తలపిస్తుందని అన్నారు. ఆలస్యం కూడా న్యాయాన్ని దూరం చేయడమే అవుతుందని, ప్రభుత్వ వ్యవస్థలు కంపెనీ పెట్టుబడిదారుల కొమ్ము కాయడం కాకుండా, కార్మికుల ప్రయోజనాల కోసం వారికి చిత్తశుద్ధితో అండగా నిలువాలని డిమాండ్ చేశారు.

**వివక్షాపూరిత పరిహారం...**

మృతదేహాలు దొరికిన వారికి సుమారు రూ.50 లక్షల వరకు పరిహారం అందించి, ఆనవాళ్లు కూడా దొరకని మిస్సింగ్ బాధితులకు కేవలం రూ. 25 లక్షలే ఇవ్వడం అన్యాయన్నారు. డెత్ సర్టిఫికెట్ సాకు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. మొదటి విడత రూ. 25 లక్షలు ఇచ్చేటప్పుడు అడ్డురాని డెత్ సర్టిఫికెట్, మిగిలిన రూ.75 లక్షల చెల్లింపుకు ఎందుకు అడ్డుగా మారుతోందని ప్రశ్నించారు. సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా ప్రకటించిన రూ.కోటి పరిహారాన్ని తక్షణమే ఏకమొత్తంగా చెల్లించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే మిగతా అందరికి కూడా వెంటనే నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని కంపెనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ప్రకారం యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నా, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని, గాయపడ్డ వారికి నష్టపరిహారాన్నిపెంచాలని టీపీజేఏసీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అశోక్ కుమార్ స్పష్టం చేశారు.



# ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం



**గుమ్మడిదల, డిసెంబర్ 22 (సిరి న్యూస్):** ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు. సోమవారం గుమ్మడిదల మండల పరిధిలో బీఆర్ఎస్ మద్దతుదారులుగా విజయం సాధించిన అనంతారం సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ బుద్దులదుర్గ నర్సింగరావు, కొత్తపల్లి సర్పంచ్ సూరారం మంజుల సత్తయ్య, నాగిరెడ్డిగూడెం సర్పంచ్ గడ్డం లావణ్య గోవర్ధన్ రెడ్డి సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి దిశగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు కృషి చేయాలని గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, హుస్సేన్, చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గణేష్ అప్ప, చక్రపాణి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి,గోపాల్, సందీప్ గౌడ్, శివ, వెంకటేశం,కర్ణాకర్ రెడ్డి, ఆంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన సర్పంచులకు ఘన సన్మానం**

గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే సర్పంచులు నేడు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని సి జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనంతారం సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ బుద్దులదుర్గ నర్సింగరావు, కొత్తపల్లి సర్పంచ్ సూరారం మంజుల సత్తయ్య, నాగిరెడ్డిగూడెం సర్పంచ్ గడ్డం లావణ్య గోవర్ధన్ రెడ్డి సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమాం అనంతరం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఘనంగా ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి సన్మానించారు.

# సేవా కార్యక్రమాలే మైత్రి ఫౌండేషన్ లక్ష్యం




- సంప్రదాయ బద్ధంగా సామూహిక శ్రీమంతాలు
- ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్

**గుమ్మడిదల, డిసెంబర్ 22 (సిరి న్యూస్):** నిరుపేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడమే మైత్రి ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ తెలిపారు. మైత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో గుమ్మడిదలలో 40 మంది గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా గుమ్మడిదల మండలం పరిసర ప్రాంతాల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా ఉచిత అంబులెన్స్ సేవలు, బ్లడ్ డొనేషన్, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మైత్రి ఫౌండేషన్ నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆడవారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. అమ్మగా, తోబుట్టువుగా, భార్యగా, కుమార్తెగా ప్రతి మహిళ సమాజానికి అండగా నిలుస్తుందని, వారి గౌరవం కాపాడటం ప్రతి మనిషి కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మానస్విని, హెచ్ఈఓ శ్రీనివాస్, చంద్రిక, సుస్మిత, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మహిళలకు సామూహిక శ్రీమంతం**

గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ బద్ధంగా సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి సంప్రదాయ బద్ధంగా పూలు పండ్లతో ఆశీర్వదించారు.



# బీరంగూడ కమ్యూనిటీ హాల్ ప్రహరి గోడ నిర్మాణానికి అనుమతి ఇవ్వండి



**అమీన్ పూర్, డిసెంబర్ 23, (సిరిన్యూస్)** అమీన్ పూర్ గ్రేటర్ పరిధిలోని బీరంగూడ కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదోని రవీందర్ ఆధ్వర్యంలో బీరంగూడ గ్రామ ప్రజలు కలిసి తహసిల్దార్ వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు, బీరంగూడ గుట్ట కమాన్ ప్రాంతంలో బీరంగూడ కమ్యూనిటీ హాల్ చుట్టూ ఖాళీ స్థలం ఉండడం వల్ల చెత్తచెదారంతో కుడి మురికి కుంపటిగ మారి అసాంఘిక శక్తులకు నిలయంగా ఏర్పడుతుందని, అట్టి కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడితే చుట్టు పరిశుభ్రంగా ఉండటమే కాకుండ స్థానిక ప్రజలకు సౌకర్యవంతంగ ఉండి అనేక రకాలుగ ఉపయోగించుకునేందుకు వీలుగా ఉంటుందని తహసిల్దార్ వెంకటేశంకు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు, సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ జిల్లా అధికారులకు సమస్యను వివరించి తొందరలోనే అనుమతులు ఇచ్చేలా సహకరిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆధెల్లి రవీందర్, గుట్ట మీద చిన్న, వీరేష్, పెద్ద వీరేష్, ఎడ్ల రాజమల్లేష్, నక్కల కిష్టయ్య, దండు జ్ఞానేశ్వర్, ఎడ్ల అశోక్ సారా నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు
# ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సన్మానం

**నార్సింగి, డిసెంబర్ 22 (సిరి న్యూస్):** మండల కేంద్రంలోని నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ నివాసం లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో గెలిచిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పురస్కరించుకొని, బాధ్యతలు స్వీకరించనున్న ప్రజా ప్రతినిధులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు పోయాయని, అదే స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వంతో కలిసి ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాజీ సర్పంచ్ యెర్రం అశోక్ గుప్తా, శ్రవణ్ కుమార్ (బాబీ), పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, యూత్ నాయకులు రాజశేఖర్, ఓం ప్రకాష్ యాదవ్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా కొలువు దీరిన గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గాలు

**నార్సింగి, డిసెంబర్ 22 (సిరి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు డిసెంబర్ 22 సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టాలన్న ప్రభుత్వ ఆదేశానుసారం మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో తమ బాధ్యతలను చేబట్టారు. పండగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమాలలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన నార్సింగిలో స్థానిక ఎంపీడీఓ ప్రీతీ రెడ్డి ఆధ్వర్యంలో, ఈఓ అంజి రెడ్డి సమక్షంలో సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, ఉప సర్పంచ్ గా యెన్నం రాజేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. భీం రావు పల్లి లో కిష్ట జనార్ధన్, గరిజల మనోహర్, నర్సంపల్లి లో కొండాపురం భాగ్య లక్ష్మీ, బొమ్మగారి ప్రభాకర్, పెద్ద తాండా లో నేనావత్ దుశాని, మాలోత్ మోహన్, శంఖాపూర్ పార్శ సంతోష్, వెంకోళ్ళ మహేష్, శంఖాపూర్ తాండా లో నేనావత్ మహేందర్ సింగ్, పాల్య నరేష్, శేరిపల్లి లో బందారి సంతోష, చెప్యాల విజయ్ కుమార్, వల్లూరు పిప్పిరి వినోద్ కుమార్, మిర్దొడ్డి రేఖ, జప్తి శివునూరు లో కాబోజీ బాల నరసింహులు, గంగబోయిన రాములు సర్పంచ్ ఉప సర్పంచులు గా గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల సమక్షం లో ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ పై













నమ్మకం ఉంచి తమను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా తమ పాలకవర్గం అంతా కలిసి కట్టుగా పని చేస్తూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, అందుకు అధికారులు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన పాలకవర్గాలకు నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానాలు చేశారు.

# కొలువుదీరిన నూతన పాలకవర్గం

**వెల్దుర్తి డిసెంబర్ 22,( సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలోని వెల్దుర్తి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ బలరాము రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండెం ఆదర్శ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తానని, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్‌తో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.




# పంచాయతీ నూతన పాలకవర్గం

**నర్సాపూర్ డిసెంబర్ 22( సిరి న్యూస్)** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు దీనిలో భాగంగా ఆవంచ గ్రామంలో సర్పంచ్ గా రాజీపేట స్రవంతి ఉప సర్పంచ్ గా యాదయ్య వార్డు మెంబర్లు ఎంపీడీవో మధులత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఆవంచ గ్రామానికి చెందిన ఇద్దరు పత్రిక విలేకరులు వార్డ్ మెంబర్ గా గెలిచారు అనంతరం గ్రామస్తులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆవంచ గ్రామ సర్పంచిగా రాజపేట స్రవంతి ప్రమాణస్వీకారం






# ఆనాడు తండ్రి సర్పంచ్... 25 ఏళ్ల తర్వాత కుమారుడు సర్పంచ్



**మనోహరాబాద్, డిసెంబర్ 22 సిరి న్యూస్** ఆనాడు తండ్రి సర్పంచ్ కాగా సరిగ్గా 25 ఏళ్ల తర్వాత అతని కుమారుడు సర్పంచ్ అయ్యారు. అప్పటి సర్పంచ్ కోడలు సైతం వార్డు సభ్యురాలుగా గెలుపొందారూ. 25 ఏళ్ల క్రితం గ్రామ ప్రజలు అతన్ని సర్పంచ్ గా గెలిపించి 25 ఏళ్ల తర్వాత అతని కుమారున్ని ప్రజలు సర్పంచ్ గా గెలిపించారు. మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామాన్ని 25 ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. మొదటిసారి పంచాయతీ ఎన్నికలకు ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. ఆ సమయంలో కందల సాయిలు సర్పంచ్ గా పోటీ చేసి ప్రజల మన్ననలతో గెలుపొందారు. సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత ఈ గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. అప్పటి సర్పంచ్ సాయిలు కుమారుడు రాజనర్సింహ పోటీ చేశారు. ఈ గ్రామంలో ఈ ఎన్నికలలో ఏడుగురు అభ్యర్థులు పోటీ చేయగా అప్పటి సర్పంచ్ కుమారుడైన రాజనర్సింహను 100 ఓట్ల మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజనర్సింహ మాట్లాడుతూ గ్రామస్తులు అప్పుడు మా తండ్రిని ఆదరించి గెలిపించారు. ఇప్పుడు ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ గా గెలిపించారు. అలాగే తన వదిన అయిన జానకిని వార్డు సభ్యురాలిగా గెలిపించారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోతూ గ్రామ అభివృద్ధికి పాటు పడతమని సర్పంచ్ తెలిపారు.









మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం పాంపల్లి గ్రామంలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ పెరుమాండ్ల కాడి యశోద బాలకృష్ణ, ఉప సర్పంచ్, గాదే సత్యనారాయణ పాలకవర్గం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయిలాపూర్ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం నూతన సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్... ఉప సర్పంచ్ గా ఎర్ర రాజు గౌడ్.





మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కొట్టాల గ్రామ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



హవేలి ఘనపూర్ మండలం ముత్తయికోట గ్రామ సర్పంచ్ గా సగ్గాన్న గారి శ్వేత కిరణ్ గౌడ్ ప్రమాణ స్వీకారం..



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కుకుట్లపల్లి గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జాజితాండ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం




మెదక్ జిల్లా కౌడిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# బ్రెంకల కుంటను కబ్జా కోరల నుంచి కాపాడాలి



- తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు
- సానుకూలంగా స్పందించిన తహసీల్దార్
- ఏడి సర్వే నిర్వహించి రక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ
- అధికారులు ఇకనైనా స్పందిస్తారా వేచి చూడాలి

**నార్సింగి, డిసెంబర్ 22 (సిరి న్యూస్)** : కబ్జాకు గురవుతున్న బరెంకల కుంట ను కాపాడాలని బీజేపీ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రం సమపర్పించారు. అనంతరం బీజేపీ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం లింగా రెడ్డి, మండల అధ్యక్షుడు మీడియా తో మాట్లాడారు. నార్సింగి సర్వే నం. 624 లో 5.14 ఎకరాల బ్రెంకల కుంట భూమి అని, అది రెవెన్యూ రికార్డులలో కూడా ఉందని వార్తా పత్రికలలో ప్రచురితమైన వార్తా కథనాల ద్వారా తెలుసు కున్నామని అన్నారు. గతం లో ప్రచురితమైన వార్తా కథనాల పై స్పందించిన అప్పటి తహసీల్దార్ షేక్ కరీం స్పందించి సదరు భూమి పై ఇరిగేషన్ శాఖ వారితో పాటు సర్వే నిర్వహించి హద్దులను కూడా ఏర్పాటు చేశారని వార్తా కథనాల ద్వారా తెలిసిందని తెలిపారు. హద్దులు ఏర్పాటు చేసినా ఆ కుంటను కొందరు బడా నాయకుల అండతో మళ్ళీ కబ్జా చేస్తున్నట్లు తెలిసి తహసీల్దార్ గ్రేస్ బాయి కి ఆ భూమిని కబ్జా కోరుల నుంచి కాపాడాలని వినతిపత్రాన్ని అందజేశామని అన్నారు. ఈ వినతి పత్రం ప్రతులను తూప్రాన్ ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, ప్రజా భవన్ కు కూడా పంపుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని ఏడి గారితో మళ్ళీ సర్వే నిర్వహించి, పై అధికారులకు నివేదిక పంపి బ్రెంకల కుంట రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మైలారం నరసింహులు, మాజీ వార్డు సభ్యుడు నరేష్, నాయకులు గురు పాదం, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేటి తరానికి యువకులు ఆదర్శం

- గ్రామపంచాయతీ బాధ్యతలు చేపడుతున్న సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు..
- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా





**చిలిపిచేడ్ డిసెంబర్22 (సిరి న్యూస్)** చిలిపిచేడ్ మండల కేంద్రంలో నూతనంగా యువకులు సర్పంచులు కావడం గర్వకారణం చిలిపిచేడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ లోనుంచి పోటీ చేసిన 10 వార్డు మెంబర్లుకు , మరియు సర్పంచ్ జుల అనిల్, ఉప సర్పంచ్ శ్రీరాములు కు నేడు సోమవారం మన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గ్రామానికి వచ్చి శాలువా కప్పి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాబోయే తరానికి యువకులు నిదర్శనం అన్నారు. ఇలాంటి యువకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెప్పుకొచ్చారు. మాజీ సర్పంచ్ దుర్గారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాళ్లకల్, రంగాయిపల్లి పాఠశాలల్లో గణిత దినోత్సవం

**మనోహరాబాద్, డిసెంబర్ 22. సిరి న్యూస్** గణిత పితామహుడు రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవంను మండలంలోని కాళ్లకల్, రంగాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కల్లకల్ పాఠశాల గణిత ఉపాధ్యాయులు నర్సింగం, నాగిరెడ్డి, మమత , రంగాయిపల్లి పాఠశాలలో హెచ్ఎం మురళీ మనోహర్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్, గణిత మేళ, స్పీచెస్ తదితర కార్యక్రమాలు నిర్వహించినారు. అన్ని రంగాల్లో గణితం అంతర్భాగమని కాళ్లకల్, రంగాయిపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ , మురళీ మనోహర్ లో తెలిపారు. గణితం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏ రంగంలో అయినా నిష్ణాతులుగా తయారవుతారని తెలిపారు. మల్టిప్లికేషన్ టేబుల్, యాంగిల్స్ అండ్ లైన్స్, టేబుల్ ఫ్లవర్స్, ప్రైమ్ నంబర్స్, షేప్స్ పార్క్, వాపార్ట్స్ ఆఫ్ యాంగిల్స్, జామెట్రికల్ పార్క్, కోఆర్డినేట్ పాయింట్స్ ఇన్ గ్రాఫ్ నేరాల్లో తదితర మోడల్స్ బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉమాదేవి, స్టెల్లా, రత్నశ్రీ పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద పాలసీ



**మనోహరాబాద్, డిసెంబర్ 22. సిరి న్యూస్** మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్ ప్రమాద పాలసీ చేయించారు. సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం పంచాయతీ కార్మికులకు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున ఈ యాక్సిడెంట్ పాలసీని చేయించి కార్మికులకు ప్రమాద బీమా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు బాగుంటేనే గ్రామం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. వారి ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఏమైనా ప్రమాదాలు జరుగుతే ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ ప్రమాద బీమా పాలసీ చేయించామని ఆమె తెలిపారు.

# అట్టహాసంగా ప్రమాణ స్వీకారాలు



**మనోహరాబాద్, డిసెంబర్ 22. సిరి న్యూస్** మండల వ్యాప్తంగా నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం కొలువయ్యారు. అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రమాణ స్వీకారాలు చేయించారు. మండలంలో 17 గ్రామపంచాయతీలలో సర్పంచ్లతోపాటు పాలకవర్గం సభ్యులు కొలువయ్యారు. గ్రామపంచాయతీలను అందంగా తీర్చిదిద్దారు. మామిడి తోరణాలు వివిధ రకాల పూలతో అలంకరించారు. వేద బ్రాహ్మణుల చేత పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యమని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అందే సంక్షేమ పథకాలను అందించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రజలకు వారు హామీ ఇచ్చారు. నేటి నుండి గ్రామాలలోని అన్ని వాడల్లో తామంతా పర్యటించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.



# గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం





చిలిపిచేడ్ మండలం చండూరు గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు చండూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచిన అభ్యర్థి శేషాద్రి, బిఆర్ఎస్ నుంచి బలపరిచిన వ్యక్తి ఉప సర్పంచ్ మన్నే వెంకటేశం, వార్డు మెంబర్లు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. నేడు సోమవారం బిఆర్ఎస్ నుండి గెలిచినటువంటి ఉప సర్పంచ్ మన్నే వెంకటేశం గారిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని వారిని సన్మానించారు.